


విజ్ఞులైన ఆమదాలవలస నియోజకవర్గ ఓటరు మహాశయులకు విజ్ఞప్తి
తమ్మినేని సీతారాం అను నేను ఆమదాలవలస నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్నాను. మీ అతి పవిత్రమైన, విలువైన ఓటును "ఫ్యాన్" గుర్తుపై వేసి అఖండమైన మెజార్టీతో గెలిపించగలరని ప్రార్థన
విద్య
అమ్మ ఒడి, ట్యాబులు, విద్యాకానుక, గోరుముద్ద, ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ బోధన
వైద్యం
అభివృద్ధి
సామాజిక భద్రత
మహిళా సాధికారత
పేదలందరికీ ఇళ్లు
అక్కచెల్లెమ్మల పేరిట పేదలకు ఇంటి స్థలాలు, ఇళ్లు
నాడు-నేడు
నాడు-నేడు స్కూళ్లు, ఆసుపత్రులు
ఉన్నత విద్య
వ్యవసాయం
ఫ్యాన్ గుర్తుకే మన ఓటు
ఆమదాలవలస అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం నమూనా
1
2
3 తమ్మినేని సీతారాం
4
5
6
7
8 NOTA
పోలింగ్ తేది: 13-05-2024 సోమవారం
బ్యాలెట్ నెం. 3
తమ్మినేని సీతారాం
ఆమదాలవలస నియోజకవర్గ
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి
మీ అతి విలువైన ఓటు ముద్రను ఫ్యాన్ గుర్తుపై వేసి, వేయించి అఖండమైన మెజార్టీతో గెలిపించ ప్రార్థన

క్లుప్తంగా

కాళింగులను అవమానించిన టీడీపీ!



కాళింగ సామాజిక వర్గాన్ని చులకన పరిచేలా మాట్లాడుతున్న వీడియో క్లిప్ చిత్రం

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం: వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ సామాజిక వర్గాన్ని ఉద్దేశిస్తూ టీడీపీ ఎంపీ అభ్యర్థి రామ్మోహన్‌నాయుడు సమక్షంలో శ్రీకాకుళం రూరల్‌కు చెందిన టీడీపీ నాయకుడు నీచంగా మాట్లాడారు. ఎన్నికల ప్రచార సభలో అందరి ముందూ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో దుమారాన్ని లేపాయి. తమను కించ పరిచేలా ఉన్నాయని కాళింగ సామాజిక వర్గానికి చెందిన వారు మండిపడుతున్నారు. సోషల్ మీడియాలోనే టీడీపీ నేతపై ధ్వజమెత్తుతున్నారు.

వేతనంతో కూడిన ఇంటర్న్‌షిప్

ఎచ్చెర్ల క్యాంపస్: రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం, ఐఐటీ తిరుపతి ఆర్వీ అసోషియేషన్ గ్లోబల్ సివిల్ ఇంజినీరింగ్ కన్సల్టేషన్ సంస్థతో విద్యార్థుల ఇంటర్న్‌షిప్‌కు ఒప్పందం కుదుర్చుకున్నట్లు శ్రీకాకుళం ఆర్జీయూకేటీ క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కొక్కిరాల వెంకట గోపాల ధన బాలాజీ తెలిపారు. ఈ మేరకు ఎస్ఎంపురం క్యాంపస్ నుంచి శనివారం ప్రకటన విడుదల చేశారు. చాన్సలర్ ప్రొఫెసర్ కేసీ రెడ్డి, వైస్ చాన్సలర్ విజయ్ కుమార్‌ల సమక్షంలో నూజివీడులో తిరుపతి ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణతో కూడిన బృందంతో ఒప్పందం జరిగిందని పేర్కొన్నారు. ఇంటర్న్‌షిప్‌లో వేతనంతో కూడిన నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కాలానుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్య కల్పన లక్ష్యంగా కృషి చేయనున్నట్లు వివరించారు.

1728 మద్యం బాటిళ్ల పట్టివేత

మెళియాపుట్టి: పట్టుపురం సమీపంలో శనివారం టెక్కలి సెబ్ స్టేషన్ సీఐ జీఎస్ రాజశేఖర్ తన సిబ్బందితో నిర్వహించిన తనిఖీల్లో ఒడిషాకు చెందిన 1728 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని ఆటో డ్రైవర్, యజమాని నాగవంశం లక్ష్మణరావు, తాడే షణ్ముఖరావులుపై కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు. అడిషనల్ ఎస్పీ గంగాధరం ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. తనిఖీల్లో ఎస్ఐ కె.గణేష్, పలాస డీటీఎఫ్ సీఐ పి.రామచంద్రకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నందిగాం: మండలంలోని మద్దిలివానిపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నందిగాం గణేష్ కాలనీకి చెందిన రాజాపు బలరాం(80) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..బలరాం కొంత కాలంలో మతి స్థిమితం లేకుండా ఉన్నాడు. శనివారం వేకువజామున నందిగాం నుంచి టెక్కలి వైపు జాతీయ రహదారి గుండా నడుచుకుంటూ వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని టెక్కలి జిల్లా కేంద్ర ఆసుపత్రికి శవపంచనామా నిమిత్తం తరలించారు. బలరాంకు భార్య నారాయణమ్మ, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పెద్దకుమారుడు ప్రకాశరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై మహమ్మద్ అమీర్ అలీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రూ.4 లక్షల విలువైన గడ్డికుప్పలు దగ్ధం

- టీడీపీ నాయకులపై ఫిర్యాదు

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి రైతుబజార్ సమీపంలో శనివారం జరిగిన అగ్నిప్రమాదంలో పోతాభక్తుల కొండలరావు, గోపిలకు చెందిన రెండు గడ్డికుప్పలు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న కోటబొమ్మాళి అగ్రిమాపక కేంద్రం ఎస్ఐ పి.ఆర్.రెడ్డి, సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. 70 ఎకరాల పొలానికి రెండు వరిగడ్డి కుప్పలు కాలి బూడిదయ్యాయని, రూ.నాలుగు లక్షల మేర నష్టపోయామని బాధితులు వాపోయారు. కాగా, ఘటనా స్థలానికి సమీపంలో టెక్కలి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కింజరాపు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలూ ఎన్నికల ప్రచారం చేశారని, మందుగుండు తారాజువ్వలు పేల్చడంతో అగ్గిరవ్వలు ఎగిరి పడి ఈ ప్రమాదం సంభవించిందని, సమగ్ర విచారణ జరిపి టీడీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని కోటబొమ్మాళి వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, ఎంపీటీసీ కమ్మకట్టు శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ కాల్ల సంజీవరావు, వైఎస్సార్ సీపీ నాయకుడు కమ్మకట్టు విశ్వనాథరెడ్డి శనివారం టెక్కలి సబ్‌కలెక్టర్ నూరుల్‌కమార్‌కు ఫిర్యాదుచేసారు. అనంతరం ఎంపీడీఓ ఎచ్చెర్ల పద్మజ విచారణ చేపట్టారు.

అక్కవరంలో బీరువా చోరీ

టెక్కలి రూరల్: మండలంలోని అక్కవరంలో చోరీ జరిగింది. గ్రామానికి చెందిన కుమ్మరి కృష్ణారావు ప్రతి రోజు తన ఇంటి మేడపై కుటుంబసభ్యులతో కలిసి పడుకునేవాడు. ఎప్పట్లాగే శుక్రవారం రాత్రి కూడా ఇంటిపై పడుకుని శనివారం ఉదయం లేచి కిందకు దిగేసరికి ఇంట్లో బీరువా కనిపించలేదు. చోరీ జరిగిందని గుర్తించి టెక్కలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం గ్రామ పరిసరాల్లో వెతకగా కొంతదూరంలో పొలంలో బీరువాను స్థానికులు గుర్తించారు. దుస్తులు చెల్లాచెదురుగా పడేసి బీరువాలో ఉన్న సుమారు రెండు తులాల బంగారు వస్తువులు, 14 తులాల వెండి వస్తువులు పట్టుకుపోయారు. ఈ మేరకు పోలీసులు వివరాలు సేకరించారు.



ఆమదాలవలస రూరల్: తోటాడలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న తమ్మినేని సీతారాం



పాతపట్నం: పాతపట్నం ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస రూరల్: తొగరాంలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరుతున్న సర్పంచ్ తమ్మినేని వాణీసీతారాం

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



ఆమదాలవలస రూరల్: ఫీర్‌సాహెబ్‌పేటలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని మహిళలకు కోరుతున్న తమ్మినేని సీతారాం



పొందూరు:గంద్రేడులో చైతన్యరథంపై నుంచి మాట్లాడుతున్న ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, స్పీకర్ తమ్మినేని సీతారాం

ప్రచార పర్వం

ఆఖరి రోజు వైఎస్సార్‌సీపీ నాయకులు ఆమదాలవలస, పాతపట్నం నియోజకవర్గాల్లో భారీగా బైక్ ర్యాలీలు చేపట్టి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. శనివారం చేపట్టిన ప్రచారంలో ఇంటింటికీ వెళ్లి ఈ ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును వివరించారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

\- సాక్షి నెట్‌వర్క్



కొత్తూరు: నేతాజీనగర్ కాలనీలో ప్రచారం చేస్తున్న జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యుడు లోతుగెడ్డ తిరుపతిరావు



ఆమదాలవలస రూరల్: దూసిపేటలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తమ్మినేని సీతారాం



పాతపట్నంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి న్విహించిన ర్యాలీలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



కొత్తూరు: మెట్టూరు బిట్-2లో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ ధర్మారావు



పాతపట్నం: ఇందిరమ్మ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్



బూర్జ: దొంకలపర్తలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు



ఎల్.ఎన్.పేట: చిన్నకొల్లివలస పునరావాస కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ జ్యోతిలక్ష్మి, సర్పంచ్ రామారావు



ఆమదాలవలస: అక్కివలసలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు

పాతపట్నంలో 2,25,313 మంది ఓటర్లు

- 2019లో 2,03,543 మంది
- ప్రస్తుత పెరిగిన ఓటర్ల సంఖ్య 21,770

నియోజవర్గంలో మండలాల వారిగా ప్రస్తుత ఓటర్ల జాబితాలు ఇలా ఉన్నాయి.

మండలం	పురుషులు	స్త్రీలు	ఇతరులు	మొత్తం
పాతపట్నం	29,099	29,467	02	58,568
మెళియాపుట్టి	22,688	22,971	05	45,664
ఎల్.ఎన్.పేట	14,269	14,215	01	28,485
కొత్తూరు	30,035	29,970	00	60,005
హిరమండలం	16,276	16,313	02	32,591

పాతపట్నం: నియోజకవర్గ ఓటర్ల సంఖ్య ఈ ఏడాది కాస్త పెరిగింది. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో పోల్చితే ప్రస్తుతం ఏకంగా 21,770 మంది కొత్త ఓటర్లుగా చేరారు. తాజా జాబితా ప్రకారం పాతపట్నం మండలంలో ఓటర్ల సంఖ్య బాగా పెరిగింది. 2019 ఎన్నికల సమయంలో పాతపట్నం నియోజకవర్గంలో ఐదు మండలాల మొత్తం ఓటర్లు 2,03,543 ఉండేవారు. ఇప్పుడా సంఖ్య 21,770 వరకు పెరిగింది.

వైఎస్సార్ సీపీలో పలు కుటుంబాల చేరిక




పార్టీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న రెడ్డి ఓం శ్రీకృష్ణ

కొత్తూరు: మండలంలోని జోగిపాడు, ఉప్పరపేట, నేరడి గ్రామాలకు చెందిన 15 కుటుంబాల వారు శనివారం పాతపట్నంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో బంటు రాముడు, అన్నెపు కృష్ణారావు తదితరులు ఉన్నారు. వీరికి ఎమ్మెల్యే రెడ్డి శాంతి కుమారుడు రెడ్డి ఓం శ్రీకృష్ణ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో నేరడి సర్పంచ్ నక్క వెంకటరావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు వజ్జి జ్ఞానేశ్వరరావు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే తూర్పుకాపుల అభివృద్ధి

- తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్మన్ మామిడి శ్రీకాంత్



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): తూర్పుకాపులను అన్ని రకాలుగా గుర్తించి అభివృద్ధికి కృషి చేసింది సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్మన్ మామిడి శ్రీకాంత్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ హయాంలో తూర్పుకాపులకు జరిగిన లబ్ధిని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు సుమారు 30లక్షల మంది తూర్పుకాపులు ఉన్నారని చెప్పారు. టీడీపీ హయాంలో తూర్పుకాపులకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి జరిగింది వైఎస్సార్‌సీపీ హయాంలోనేనని స్పష్టం చేశారు. తూర్పుకాపు కార్పొరేషన్ ఏర్పాటుచేసి రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించి ఆదుకున్నారని తెలిపారు. తూర్పుకాపు సంక్షేమ భవన నిర్మాణాలకు స్థలాల్ని కేటాయించారని చెప్పారు. రాష్ట్రంలో తూర్పుకాపులకు సీఎం జగన్ మోహన్‌రెడ్డి 7 ఎమ్మెల్యే స్థానాలు, 2 ఎంపీ స్థానాలకు అవకాశమిస్తే టీడీపీ కేవలం రెండు ఎమ్మెల్యే, ఒక ఎంపీ స్థానానికే అవకాశం కల్పించినట్లు చెప్పారు. వైఎస్సార్‌సీపీని గెలిపించేందుకు తూర్పుకాపులంతా సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే కళింగ కోమట్లకు గుర్తింపు

- కళింగవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ అంధవరపు సూరిబాబు



శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే కళింగ కోమట్ల(వైశ్యుల)కు గుర్తింపు లభించిందని కళింగ వైశ్య, భేరి వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ అంధవరపు సూరిబాబు అన్నారు. నగరంలో శనివారం ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో రాష్ట్రవ్యాప్తంగా కళింగవైశ్యుల కష్టాలను తెలుసుకుని కార్పొరేషన్ ఏర్పాటుచేస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి తనకు ఛైర్మన్ పదవి అప్పగించారని చెప్పారు. టీడీపీ హయాంలో కళింగవైశ్యులకు ఒక్క నామినేటెడ్ పదవి కూడా రాలేదని, రాజకీయంగా ఎదగనివ్వలేదని చెప్పారు. సీఎం జగన్ కళింగ కోమట్లను ఓబీసీ జాబితాలో చేర్పించేందుకు ఎన్‌సీబీసీకి సిఫారసు చేశారని గుర్తు చేశారు. తిరుపతిలో కళింగ వైశ్యుల కోసం 20 సెంట్ల స్థలాన్ని మంగళం అనే గ్రామంలో ఇచ్చారని తెలిపారు. జీవో నెంబర్ 25 విడుదల చేసి కళింగ కోమట్లను బీసీల్లో చేర్చారని చెప్పారు. నగరంలో కళింగవైశ్యులు వ్యాపారాలు సజావుగా సాగించేందుకు పొట్టి శ్రీరాములు పెద్దమార్కెట్‌ను మంత్రి ధర్మాన ప్రసాదరావు అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. మరో పెద్ద మార్కెట్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

మద్యం దుకాణాల బంద్



హిరమండలంలో మద్యం దుకాణాన్ని మూసివేస్తున్న దృశ్యం

హిరమండలం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శనివారం సాయంత్రం ఐదు గంటలకు మద్యం దుకాణాలు మూతపడ్డాయి. ఎన్నికలకు 36 గంటల వ్యవధి ముందు మద్యం షాపులను మూసివేయాలన్న నిబంధన ఉంది. సోమవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభంకానుంది. హిరమండలంలోని మూడు షాపులతో పాటు అవలంగి సమీపంలోని షాపును ఎక్సైజ్ అధికారులు మూసివేశారు.

బంగారమ్మ పండగలు ప్రారంభం

ఎల్.ఎన్.పేట: మండలంలోని లక్ష్మీనర్సుపేట గ్రామం వంశధార నదీ తీరంలో కొలువైన బంగారమ్మ పెద్ద పండగలను నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తిచేశారు. శనివారం చాటింపుతో పండగలకు మొదటి అంకురం ప్రారంభం అవుతుందన్నారు. ఈ నెల 13వ తేదీ సోమవారం ఉజ్జిడి బండి ఊరేగింపు జరుగుతుందన్నారు. ఈ నెల 28వ తేదీ వరకు పండగలు జరుగుతాయని, ప్రతీ రోజు అమ్మవారికి పూజలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామస్తులతోపాటు పరిసర గ్రామాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

ఓటు వజ్రాయుధం



బూర్జ: బూర్జలో ఓటు హక్కు వినియోగంపై బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

బూర్జ: ఓటు వజ్రాయుధం, ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎస్.వి.అంబేద్కర్ అన్నారు. మండల కేంద్రంలోని బూర్జలో శనివారం తహసీల్దార్ కార్యాలయం నుంచి స్థానిక పోలీసు స్టేషన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి ప్రలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం ఓటును తప్పనిసరిగా సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పి.బాబూరావు, ఏపీఓ వి.రాజీకుమార్, పలు శాఖల అధికారులు, వైఎస్సార్ ఇందిర క్రాంతి పథకం సిబ్బంది, ఉపాధి హామీ, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

మెళియాపుట్టి: ఓటు హక్కును ప్రతీ పౌరుడు తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఎంపీడీఓ భాస్కరరావు అన్నారు. మండలంలోని వెలుగు కార్యాలయం నుంచి స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు వెలుగు, ఉపాధి ఉద్యోగులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఏఓ తిరుపతి పట్నాయక్, వ్యవసాయశాఖ అధికారి ధానకర్ణుడు, ఏపీఓ రవి, ఈసీ ఆదినారాయణ రెడ్డి, ఏపీఎం లలిత, పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లు, సీసీలు, సీఎఫ్‌లు పాల్గొన్నారు.

కొత్తూరు: ఈ నెల 13వ తేదీన జరుగునున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతీ ఓటరు తన ఓటును వినియోగించుకోవాలని ఎంపీడీఓ త్రివిక్రమరావు కోరారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై బైక్ ర్యాలీ నిర్వహించారు. పారాపురం గ్రామ సచివాలయం నుంచి కొత్తూరు, కర్లెమ్మ గ్రామాల్లో ర్యాలీ చేపట్టారు. ఏపీఓ ప్రేమలత, ఏపీఎం జనార్దనరావు, ఉపాధి, వెలుగు, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పాతపట్నం: ఈ నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్ఐ మహమ్మద్ యాసిన్ అన్నారు. మండలంలోని బగంతర గ్రామంలో గ్రామస్తుల పోలింగ్ విధానంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

హిరమండలం: ఓటు వేయడం సామాజిక బాధ్యత అని తహసీల్దార్ మురళీధరరావు అన్నారు. మండల కేంద్రంలో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి



రాజగోపాలరావు

బూర్జ: ఉత్తరాంధ్రతోపాటు రాష్ట్ర సమాజాభివృద్ధికి ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీనే గెలిపించాలని పార్టీ మండల ఉపాధ్యక్షుడు, వ్యవసాయ సలహా మండలి సభ్యుడు బగాది రాజగోపాలరావు కోరారు. స్థానిక విలేకరులతో ఆయన మండల కేంద్రంలో శనివారం మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం, అన్ని ప్రాంతాల అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యపడిందన్నాడు. గడిచిన ఐదేళ్లలో విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్ని రంగాలలో గణనీయమైన అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమైందన్నారు. దీనిని ప్రజలంతా గుర్తించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఆమదాలవలస ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాంకు మద్దతుగా ప్రజలంతా నిలవాలని కోరారు.

నిఘా పటిష్టం చేయాలి



సిబ్బందికి సూచనలిస్తున్న డిప్యూటీ కమిషనర్ శ్రీరామచంద్రమూర్తి

కొత్తూరు: ఎన్నికలు సమీపిస్తున్నందున చెక్ పోస్టుల వద్ద నిఘా మరింతగా పెంచాలని విశాఖపట్నం డిప్యూటీ కమిషనర్ శ్రీరామచంద్రమూర్తి ఆదేశించారు. కొత్తూరు మండలం మాతల వద్ద అంతర రాష్ట్ర చెక్ పోస్టును శుక్రవారం రాత్రి తనిఖీ చేశారు. చెక్ పోస్టు సిబ్బంది ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. 24 గంటలూ తనిఖీలు చేపట్టాలన్నారు. నగదు, మద్యం, గంజాయి వంటివి అక్రమ రవాణా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొత్తూరు సెబ్ సీఐ జయరాం రెడ్డి, ఎస్ఐ ఎం.ఎ.అహమ్మద్ పాల్గొన్నారు.